క్లుప్తంగా

గర్భిణులు, పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి



వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లు అందజేస్తున్న సర్పంచ్ గంగప్పలనాయుడు

మునగపాక : మహిళలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని మూలపేట సర్పంచ్ భీశెట్టి గంగప్పలనాయుడు కోరారు. మండలంలోని మూలపేటలో అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణులకు శుక్రవారం ఆయన వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. గర్భిణులు పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి విమలగిరి, అంగన్‌వాడీ టీచర్ నాగమణి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలకు చర్యలు



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ పాపారావు

మునగపాక : మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తహసీల్దార్ పాపారావు సందర్శించారు. అరబుపాలెం, ఒంపోలు, నాగులాపల్లి ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఆయన వెంట డీటీ వినయ్ పాల్గొన్నారు.

వాడపాలెంలో నవగ్రహ శాంతిహోమం



శాంతి హోమంలో పాల్గొన్న భక్తులు

అచ్యుతాపురం : తంతడి శివారు వాడపాలెంలో శుక్రవారం నవగ్రహ శాంతి హోమం నిర్వహించారు. రథ సప్తమి వేడుకల్లో భాగంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో నవగ్రహ శాంతి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన నిర్వహించారు. సమరసతా సేవా ఫౌండేషన్ యలమంచిలి ఖండ ధర్మ ప్రచార కులు కొల్లి అప్పారావు, చోడపల్లి సత్యం, దేవుడు, కృష్ణ, పోలయ్య పాల్గొన్నారు.

వైభవంగా విజయదుర్గ విగ్రహం ఊరేగింపు

అచ్యుతాపురం : మండలంలోని హరిపాలెంలో విజయదుర్గ అమ్మవారి విగ్రహాన్ని భక్తి శ్రద్ధలతో శుక్రవారం ఊరేగించారు. ఈ నెల 19న అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్న నేపథ్యంలో అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. ఆలయం వద్ద హోమాలు నిర్వహించారు.

నూతన తహసీల్దార్ బాధ్యతల స్వీకారం



సిబ్బందితో సమావేశమైన తహసీల్దార్ జయలక్ష్మి

ఎస్.రాయవరం : ఎస్.రాయవరం మండల తహసీల్దార్‌గా వై.జయలక్ష్మి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన విజయ్‌కుమార్ ఇటీవల బదిలీపై వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా నుంచి వచ్చిన తహసీల్దార్ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు ఆహ్వానం పలికారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన తహసీల్దార్ పరిచయ కార్యక్రమం చేశారు.

నేడు మండల సమావేశం

యలమంచిలి : మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10.30 గంటలకు జరగనుందని ఎంపీడీవో అప్పలనాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ బోదెపు గోవింద్ అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశానికి అధికారులు,సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, అధికారులు హాజరు కావాలని కోరారు.

నిరంతర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం







సచివాలయం, వాటర్ ట్యాంకు, వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, సమన్వయకర్త కంబాల జోగులు

- పాలనా సౌలభ్యం కోసం సచివాలయాలు
- ప్రజల మౌలిక అవసరాలకు ప్రాధాన్యం
- ఎమ్మెల్యే బాబూరావు, ఇన్‌చార్జి కంబాల జోగులు
- పాల్మన్‌పేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం

పాయకరావుపేట : రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, నియోజకవర్గ సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. పాల్మన్‌పేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలకు వీరిరువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వీరిరువురు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాల నిర్మాణం, ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, తాగునీటి సరఫరాకు, రోడ్డు నిర్మాణాలకు ఎంతో ప్రాధాన్యం కల్పిస్తున్నారన్నారు. ప్రజలందరికీ పాలన సౌలభ్యం కోసం ప్రజల వద్దకే పాలన తీసుకురావడం కోసం గ్రామాల్లో సచివాలయాలు ఏర్పాటు చేసి, ప్రతి సచివాలయంలోను 11 విభాగాలకు చెందిన సిబ్బందిని ఏర్పాటు చేశారన్నారు. గ్రామాల నుంచి ప్రజలు దరఖాస్తులకు, వినతుల కొరకు, ప్రభుత్వ సంక్షేమ పథకాల కొరకు, భూ సమస్యలు పాస్ పుస్తకాలు, రైతులకు వరి విత్తనాలు, ఎరువులు కొరకు మండల కేంద్రాలకు వెళ్లకుండా గ్రామాల్లోనే ఏర్పాటు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. అందరికీ ఆరోగ్యం వుండాలన్న సంకల్పంతో ప్రతి గ్రామంలోను జగనన్న ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రతి పేద విద్యార్థి ఉన్నతమైన చదువుల కోసం అమ్మ ఒడి పథకం నుండి విదేశీ విద్య వరకు ఎంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. నాడు నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి చేసి ప్రవేటు విద్యాసంస్థలకు దీటుగా తయారు చేసిందన్నారు. అర్హులందరికీ నవరత్నాలు అందాలన్న ధ్యేయంతో పార్టీలకు, కుల మతాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. పేదల సొంత ఇంటి కల నేరవేరడం కోసం ఇళ్ల స్థలాలు మంజూరు చేసి, ఇంటి నిర్మాణానికి రుణ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. జగనన్న కాలనీలు జగనన్న గ్రామాలుగా రూపుదిద్దుకుంటున్నాయన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి యథాప్రకారం జరగాలంటే మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డినే గెలిపించుకోవడం కోసం అందరం కృషి చేయాలన్నారు. అంతకుముందు గ్రామంలో రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.20.5 లక్షలతో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్, రూ.87 లక్షలతో నిర్మిస్తున్న వాటర్ ట్యాంకులను ప్రారంభించారు. రూ.26 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, రూ.87 లక్షలతో నిర్మిస్తున్న మరొక వాటర్ ట్యాంకుకు ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, సమన్వయకర్త కంబాల జోగులు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు, పార్టీ జిల్లా ప్రచార ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, సర్పంచ్ కోడ కోటేశ్వరరావు, ఎంపీటీసీ మోసా మహంకాళమ్మ, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి వై.అన్నవరం, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ డి.వెంకటేశ్వరరావు, మంగవరం, గోపాలపట్నం, మాసాహెబుపేట సర్పంచ్‌లు వంగలపూడి రామారావు, పన్నీరు బాబ్జి, గెద్దమూరి నీలవేణి శ్రీనివాసరావు, పాయకరావుపేట, నామవరం పీఏసీఎస్ అధ్యక్షుడు దేవవరపు రాజేష్‌ఖన్నా, కె.సుందరీలత, పార్టీ మహిళా విభాగం సభ్యులు బొడ్డా శ్రీదేవి, కొంతం వరలక్ష్మి, పులి సీతారత్నం పాల్గొన్నారు.

వలంటీర్లకు నేటి నుంచి అభినందన సభలు

ఎస్.రాయవరం : గ్రామ వలంటీర్లకు శనివారం నుంచి అభినందన సభలు ఏర్పాటు చేస్తున్నట్టు ఎంపీడీవో సత్యనారాయణమూర్తి తెలిపారు. ముందుగా శనివారం గోకులపాడు గ్రామంలో దార్లపూడి, గుడివాడ, గుర్రాజుపేట, కొరుప్రోలు, కొత్తరేవుపోలవరం, పెద గుమ్ములూరు, పెదఉప్పలం, పెట్టుగోళ్లపల్లి, తిమ్మాపురం, చినగుమ్ములూరు గ్రామాలకి చెందిన వలంటీర్లకు అభినందన సభ ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. సోమవారం పి.ధర్మవరం గ్రామంలో గెడ్డపాలెం, వమ్మవరం, పెనుగొల్లు, డి.అగ్రహారం వారికి బుధవారం ఎస్.రాయవరంలో జేవీపాలెం, లింగరాజుపాలెం, ఎస్.రాయవరం, సర్వసిద్ధి, సైతారుపేట, ఉప్పరాపల్లి, వాకపాడు గ్రామాల వారికి అభినందన సభలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

తహసీల్దార్ కార్యాలయం వద్ద వామపక్షాల ఆందోళన



రాంబిల్లిలో రాస్తారోకో నిర్వహిస్తున్న సీఐటీయూ శ్రేణులు



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన

మునగపాక : కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తోందంటూ శుక్రవారం రెవెన్యూ కార్యాలయం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. సీపీఎం నేతలు ఆళ్ల మహేశ్వరరావు, బ్రహ్మాజీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. కార్యక్రమంలో కార్మికులు జయలక్ష్మి, రామలక్ష్మి, అంజలి, ఉమాదేవి, హేమలత, రేవతి పాల్గొన్నారు. అనంతరం జూనియర్ అసిస్టెంట్‌కు వినతి అందజేశారు.

సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

అచ్యుతాపురం : మండలంలోని హరిపాలెం,అచ్యుతాపురంలో సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్మిక, కర్షకులకు అన్యాయం చేస్తుందంటూ సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామీణ బంధు, పారిశ్రామిక సమ్మెలో భాగంగా ఈ నిరసన తెలిపారు. సీపీఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీరుపై విమర్శలు గుప్పించారు. మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అండగా నిలిచి రైతులకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ధర్మిరెడ్డి చిన్నబాబు, ఎస్.కామేశ్వరరావు, కె.రామసదాశివ రావు, కన్నంనాయుడు, రంగారావు, ఆర్.రాము, కెసోమునాయుడు, మంగమ్మ, జయ, రమణ, నర్సింగరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో

రాంబిల్లి : మండల కేంద్రంలో శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ రాస్తారోకో నిర్వహించినట్లు సీఐటీయూ మండల కార్యదర్శి జి. దేముడునాయుడు పేర్కొన్నారు. ప్రధాని మోదీ రైతులు , కార్మికులతో పాటు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విధానాలను ఆపకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, రమణ పాల్గొన్నారు.

డ్రిప్ పద్ధతిలో ఎరువుల వినియోగం మేలు



డ్రిప్ ఇరిగేషన్‌పై అవగాహన కల్పిస్తున్న ఏపీఎంఐపీ అధికారులు

కోటవురట్ల: డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఎరువుల వినియోగంతో ఖర్చు తగ్గుతుందని ఏపీఎంఐపీ పీడీ జి.వి.లక్ష్మి తెలిపారు. తంగేడు గ్రామంలో శుక్రవారం డ్రిప్ ఇరిగేషన్‌లో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. డ్రిప్ పద్ధతిలో ఎరువులు వృధా కాకుండా నేరుగా మొక్కకు అందుతుందన్నారు. తద్వారా ఎరువుల ఖర్చు తగ్గడమే కాకుండా మొక్క ఎదుగుదల బాగుంటుందన్నారు. దీని వల్ల రైతుకు సమయం కూడా ఆదా అవుతుందని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా డ్రిప్ పరికరాలను రాయితీపై అందిస్తున్నారని, చిన్న, సన్నకారు రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరుప్రోలు శివకుమార్, సిగ్నెట్ డ్రిప్ ఇరిగేషన్ కంపెనీ సిబ్బంది, ఏపీఎంఐపీ, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పట్టణంలో పలు అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి



సమావేశానికి హాజరైన కౌన్సిల్ సభ్యులు

- పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాల కల్పన
- ఆమోదించిన కౌన్సిల్ సమావేశం

యలమంచిలి : పట్టణంలో అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. యలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చైర్‌పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం సాదాసీదాగా జరిగింది. ముందుగా పట్టణంలో అన్ని వార్డుల్లో అభివృద్ధికి సంబంధించిన పనులపై 20 అంశాలతో కూడిన అజెండాపై చర్చ జరిగింది. రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా యలమంచిలి పురపాల సంఘంలో ఉన్న 40 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు విద్యుత్, సరఫరా, మరుగుదోడ్లు, వికలాంగులకు అవసరమగు ర్యాంపులు ఉండేలా ఏర్పాట్లు చేయడానికి ఆమోదం తెలిపారు. వాటిలో కనీస వసతులు లేని 5 పోలింగ్ కేంద్రాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల , కొక్కిరాపల్లి వార్డు సచివాలయం, చినగొల్లలపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తెరువుపల్లి వార్డు సచివాలయం కేంద్రాల్లో రైలింగ్‌లతో పాటు ర్యాంపులు ఏర్పాటు చేయు నిమిత్తం రూ.92,500 కేటాయించారు. యర్రవరంలో రూ.5 లక్షలతో గ్రావెల్ రోడ్డు, సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం చేయడానికి అమోదం తెలిపారు. పట్టణంలో కొక్కిరాపల్లి హైవే జంక్షన్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటుకు రూ.16.71 లక్షలు మున్సిపల్ సాధారణ నిధులు నుంచి కేటాయించారు. పట్టణంలో నూతనంగా రూ.85 లక్షలతో ఆధునికీకరిస్తున్న కొమ్మాయిగుండం చెరువు అభివృద్ధికి వాటర్‌బాడీ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ బాడీకి యలమంచిలి సమితి అధ్యక్షులుగా పనిచేసి యలమంచిలి పట్టణ అభివృద్ధిలో తోడ్పాటునందించిన కీర్తి శేషులు పిన్నమరాజు సత్యనారాయణరాజు పేరును నామకరణం చేయడానికి సభ్యులు అమోదం తెలిపారు. పట్టణంలో గత పంచాయతీ, పురపాలక సంఘం నిధులతోనే కాక విశాఖ డెయిరీ నిధులతో యలమంచిలిలో పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి యలమంచిలి పంచాయతీ సర్పంచ్‌గా 35 సంవత్సరాలు సేవలందించిన దివంగత విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు స్మారకంగా స్థానికంగా అభివృద్ధి చేస్తున్న సన్యాసమ్మ చెరువుకు తులసీరావు వనంగా నామకరణం చేయడానికి సభ్యులు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు అర్రెపు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు కమిషనర్ కె.కొండలరావు, మేనేజరు ప్రభాకరరావు, కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జిల్లా అనుబంధ కమిటీల్లో యలమంచిలికి ప్రాధాన్యం

అచ్యుతాపురం : అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజక వర్గానికి వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల్లో తగిన ప్రాధాన్యం కల్పించారు. ఆయా కమిటీల్లో చోటు సంపాదించుకున్న వారి పేర్లు తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి విడుదల అయ్యాయి. జిల్లా బీసీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శిగా ఇల్లా నాగేశ్వరరావు, దొడ్డి వరహా సత్యనారాయణ, కార్యదర్శిగా వాసుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శులుగా వేగి కృష్ణ, భీశెట్టి జోగినాయుడు, సంయుక్త కార్యదర్శులుగా ఈతల రమణ, బొడ్డేటి బాబ్జిలు నియమితులయ్యారు. జిల్లా క్రిస్టియన్ విభాగం అధ్యక్షునిగా మేకల సుధీర్ కుమార్, ఉపాధ్యక్షునిగా దిగుమర్తి జయరాజ్, ప్రధాన కార్యదర్శి పేకేటి జయరాజ్, కార్యదర్శిగా బొల్లం జోష్ రాయ్, కార్యదర్శులుగా మట్టా ఉదయ్ కుమార్, సన్నపు నిరీక్షణరావు, సంయుక్త కార్యదర్శులుగా నగిరెడ్డి మోసేస్, గోరింతల రవీంద్ర సాగర్ కుమార్‌లు నియమితులయ్యారు. జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షునిగా జామి శివ అప్పలరాజు, కార్యదర్శిగా పేకేటి రాజా, కార్యదర్శులుగా కందుల చిన్నారావు, ఈతంశెట్టి అక్కాయమ్మ, పేకేటి మురళి, సంయుక్త కార్యదర్శులు కర్రి సూర్య, మైలపల్లి సురేశ్ కుమార్, మైలపల్లి జగన్ మోహన్, యల్లబిల్లి కొండబాబు నియమితులయ్యారు. జిల్లా ఐటీ విభాగం ఉపాధ్యక్షునిగా భీశెట్టి గంగ అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శిగా కూండ్రపు రమణ, కార్యదర్శిగా జువ్వాల రాజ్‌కుమార్, జాలి గోవిందరెడ్డి, చదరం రాము, కొల్లు దుర్గా ప్రసాద్, ద్వారపురెడ్డి త్రినాథ్‌రావు, మళ్ల నవీన్, సయుక్త కార్యదర్శిగా దుంగ నూకేశ్, జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా చిందాడ దేవి, కార్యదర్శిగా భీమరశెట్టి కోమలి, సంయుక్త కార్యదర్శులుగా ఆడారి మంగతల్లి, దేశంశెట్టి నారాయణమ్మ, పెంటకోట ఆదిలక్ష్మి, మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శులుగా షేక్ భాష, ఇస్మాయిల్‌లు, కార్యదర్శులుగా అజ్మీర్ వలీ, లాల్ మహ్మద్, సంయుక్త కార్యదర్శులుగా సయ్యద్ బషీరులా, మహ్మద్ హుస్సయిన్, పంచాయితీ రాజ్ విభాగ ప్రధాన కార్యదర్శిగా వాసుపల్లి శ్రీను, కార్యదర్శులుగా మోటూరి వీరబాబు, వై.చక్రవర్తి , సంయుక్త కార్యదర్శిగా వీసం బంగారు బాబు నియమితులయ్యారు. రైతు విభాగం ఉపాధ్యక్షునిగా శరగడం జగన్నాథం, ప్రధాన కార్యదర్శిగా నగిరెడ్డి వెంకట రమణ, ప్రధాన కార్యదర్శిగా బెజవాడ రమణ, టెక్కలి కొండలరావు, కార్యదర్శులుగా దాడి జగన్నాథరావు, పసుపులేటి లక్ష్మణరావు, ముత్యాల భాస్కర్‌రావు, భీముని నాగేశ్వరరావులు, కార్యదర్శిగా ఉప్పలూరి నాయుడు, సంయుక్త కార్యదర్శులుగా రాయి బుజ్జి, ధూళి చిలుకునాయుడు, రాజాన సత్యనారాయణ నియమితులయ్యారు. ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా రాజాన బుజ్జిబాబు, కార్యదర్శులుగా లంబా అప్పారావు, గుంట్ల అప్పారావు, సంయుక్త కార్యదర్శులుగా మక్కా నవీన్‌కుమార్, ఈరుగుల కిశోర్, విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా కొటారి దత్తసాయి, కార్యదర్శులుగా కంతం రెడ్డి చంద్రశేఖర్, తుమ్మల గణేశ్, సంయుక్త కార్యదర్శులుగా మాడుగుల కనకారావు, పెంటకోట పవన్, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులుగా ములుకూరి వెంకట రమణ, ప్రధాన కార్యదర్శిగా ఆడారి రమణబాబు, కుసుమంచి జోగిరాజు, కార్యదర్శిగా కోలంకి మోహన్‌రావులు, కార్యదర్శిగా ములుకూరి వెంకట రమణ, కె.వి.ఆర్ సుబ్రమణ్యం, పెతకంశెట్టి లీలా భాస్కర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా చక్కా త్రినాథ్, ఎస్.నాగేశ్‌లు నియమితులయ్యారు. జిల్లా వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం అధ్యక్షునిగా మాడెం సూరి అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా దొడ్డి వీరభద్రుడు, కార్యదర్శులుగా వానపల్లి వెంకట అరుణ, వానపల్లి ముకుందేశ్వరరావు, దొడ్డి బాబూరావు, సంయుక్త కార్యదర్శులుగా దొడ్డి నాగబాబు,అముజూరి అప్పలరాజులు నియమితులయ్యారు. జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షునిగా నరాలశెట్టి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పిన్నంరాజు రవీంద్రరాజు, కార్యదర్శిగా ధన శ్రీనివాసరావు, మాడుగుల త్రినాథరావు, చదరం అప్పలనాయుడు, పీలా సందీప్‌లు నియమితులయ్యారు. జిల్లా వైఎస్సార్ సేవాదళ్ ఉపాధ్యక్షునిగా నర్మాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వడిశెల శ్రీను, ప్రధాన కార్యదర్శిగా పెంటకోట అప్పలనాయుడు, కార్యదర్శిగా భీశెట్టి ధనశ్రీను, కోరుకొండ శ్రీను, సంయుక్త కార్యదర్శిగా మాడుగుల సత్యనారాయణలు నియమితులయ్యారు. వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షునిగా కొరుప్రోలు చిన్నారావు, ప్రధాన కార్యదర్శిగా బద్ది హరిబాబు, కార్యదర్శిగా పోలవరపు పారునాయుడు, కార్యదర్శులుగా రాపేటి గౌతమ్, సీహెచ్.గగన్‌కుమార్, గోవాడ కిరణ్‌కుమార్, రాజాన పైడ భాస్కర్‌రావు, ప్రగడ శ్రీను, సంయుక్త కార్యదర్శులుగా రాజాన నాగేశ్వరరావు, ధర్మాల శ్రీను, దొడ్డి శ్రీనివాసరావులు నియమితులయ్యారు.

ఘనంగా దేవతమ్మ పండగ



బూరెల బుట్టను ఊరేగిస్తున్న దృశ్యం



ఆకట్టుకున్న కేరళ డప్పు వాయిద్యం



ఆకట్టుకున్న నేలవేషం

మునగపాక : నాగులాపల్లిలో శుక్రవారం మళ్ల కుటుంబ సభ్యుల దేవతమ్మ పండగ ఘనంగా జరిగింది. ఉదయం నుంచి దేవతమ్మను దర్శించుకునేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సేవ గరిడీలు, మేల తాళాలు, కేరళకు చెందిన డప్పు వాయిద్యాల నడుమ కోలాటాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా లోవాంబిక ఆలయ వార్షికోత్సవం

రాంబిల్లి : గోకివాడలో శుక్రవారం లోవాంబిక అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, రాంబిల్లి ఎంపీపీ శిరీష‌శ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, సర్పంచ్ సీరుకొండ శారద సూర్యనారాయణ, ఎంపీటీసీ అల్లవరపు బాజ్జి, వైఎస్సార్‌సీపీ నాయకులు ద్వారపురెడ్డి గోవిందరావు, నందవరపు రాఘవరావుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిడతలు, కోలాటాలు , తప్పెటగుళ్లతో పాటుసాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.


19న వెంకన్న ఆలయ శంకుస్థాపన




మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

మునగపాక : మునగపాకలో నూతనంగా నిర్మించతలపెట్టిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమాన్ని ఈ నెల 19న ఘనంగా నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ కోరారు. మునగపాక పంచాయతీ కార్యాలయంలో గురువారం రాత్రి గ్రామ పెద్దలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చేలా చూడాలని, గ్రామస్తులందరినీ ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని అన్నారు. అదే రోజు మధ్యాహ్నం 6వేల మందికి భోజన వసతి సదుపాయం కల్పించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, మొల్లేటి సత్యనారాయణ, మళ్ల సంజీవరావు, వెలగా శ్రీనివాసరావు, బద్దెం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం



ఎస్.రాయవరంలో జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నేతలు



రామచంద్రపాలెంలో వైద్య శిబిరం

కోటవురట్ల: ప్రతి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎంపీటీసీ పెట్ల రాంబాబు అన్నారు. రామచంద్రపాలెంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ప్రత్యేక వైద్య నిపుణులు రోగులను పరీక్షించి మందులు అందజేశారు. ఎంపీటీసీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో కార్పొరేట్ వైద్యం అందుతుండగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఇంటికే వైద్య సేవలు అందుతున్నాయన్నా రు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉన్నాయన్నారు. సర్పంచ్ పరదేశమ్మ, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, డాక్టర్ సంతోష్‌కుమార్, ఎంపీహెచ్‌ఈవో గోవిందరావు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం : వైద్యంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. సర్వసిద్ధి వైద్యాధికారి శక్తిప్రియ, గుండె, ఊపిరితిత్తుల వైద్యనిపుణులు ముర్తాజ్, కంటి వైద్య నిపుణులు వెంకట్రావు 359 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇద్దరిని అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి మెరుగైన వైద్యం కోసం తరలించారు. సర్పంచ్ భూపతి అప్పారావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా రథ సప్తమి వేడుక

యలమంచిలి : రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం యలమంచిలి పట్టణం గొల్లల కొండపై ఉన్న సూర్య నారాయణమూర్తి గుడికి భక్తులు అధికంగా తరలివచ్చి పత్యేక పూజలు చేశారు. ఇక్కడ కొండమీద వెలసియున్న సూర్యభగవానుని దర్శనానికి భక్తులు శుక్రవారం ఉదయం నుంచి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సీసీ రోడ్డుకు నిధుల కోసం ఎంపీకి వినతి



ఎంపీ సత్యవతిని కలిసిన వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎస్.రాయవరం : పెదగుమ్ములూరు శివారు సీతారాంపురం గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని అనకాపల్లి ఎంపీ డాక్టర్ భీశెట్టి సత్యవతి వైఎస్సార్‌సీపీ నాయకులు అనకాపల్లిలో శుక్రవారం కలిశారు. ఈ మేరకు ఎంపీ సత్యవతి సానుకూలంగా స్పందించినట్టు చెప్పారు. ఈ నిధుల విడుదలకు ఎంపీ సహకరించాలని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు కూడా లెటర్ ఇచ్చినట్టు వైఎస్సార్‌సీపీ నాయకులు వెలగా శ్రీనువాసరావు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో యేజర్ల సీతారామరాజు, కిరణ్, పులగల తలుపులు, ఖాదర్‌భాబా, వార్డు మెంబర్ సుబాన్‌బిబి, ఖుదాభాషా పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో కోడిపందాలు

రాంబిల్లి : గోకివాడలో గ్రామదేవత వార్షికోత్సవం, రాజుకోడూరులో తీర్ధం సందర్భంగా శుక్రవారం కోడిపందాలు నిర్వహించారు. గోకివాడకు సిబ్బందిని పంపగా, రాజుకోడూరులో తీర్ధంపై తమకు సమాచారం లేదని సీఐ లక్ష్మణరావు తెలిపారు. కోడిపందాల నిర్వహణపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.